# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 31-05-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ప్రస్తుత వేసవి కాలంలో దేశీయ పానీయాలను ఆస్వాదించాలని మన్ కి బాత్ 134వ సంచికలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.**

2. **దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**

3. **విశాఖపట్నం జిల్లా గాజువాకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు.**

4. **ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు ఈరోజు పోటీ పడనున్నాయి.**

==========================

ప్రస్తుత ఎండల సమయంలో దేశీయ పానీయాలను ఆస్వాదించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆకాశవాణి ద్వారా మన్ కి బాత్.. మనసులోని మాట కార్యక్రమం 134వ సంచికలో తన మనసులోని భావాలను ఈరోజు ఆయన దేశ ప్రజలతో పంచుకున్నారు. భారతీయ పానీయాల గురించి ఆయన పలు విషయాలు తెలిపారు. దక్షిణ భారతదేశంలో లభించే పానకం, మసాలా మజ్జిగ, సాంబారు, ఒడిశాలో లభించే బేల్ పానా కేవలం పానీయాలు మాత్రమే కాదని, అవి భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంప్రదాయాలలో ఒక భాగమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలియజేస్తూ..

వాయిస్..30 సెకన్లు

--------------------------

దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో పండే మామిడి రకాల విశిష్టతను ఆయన ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బంగినపల్లి, తోతాపురి, నీలం, మాల్గోవా రకాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సువర్ణరేఖ మామిడి ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ప్రాంతాన్ని బట్టి మామిడి పండ్ల రూపం, రంగు, రుచి భిన్నంగా ఉంటాయని, భారతదేశ వ్యవసాయ వైవిధ్యానికి ఇవి నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొంటూ..

..వాయిస్.. 25 సెకన్లు

---

నెదర్లాండ్స్ పర్యటనలో భారత చరిత్రకు చెందిన అమూల్యమైన చోళుల కాలం నాటి 24 పురాతన రాగి ఫలకాలను భారతదేశానికి తిరిగి అప్పగించడం గర్వకారణమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మొదటి రాజేంద్ర చోళుడు, రాజరాజ చోళుడి కాలానికి చెందిన ఈ ఫలకాలు చోళ సామ్రాజ్య వైభవం, సముద్ర శక్తి, ఆగ్నేయ ఆసియా దేశాలతో ఉన్న సంబంధాలను వివరిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

---

మంచి సంకల్పం, నిరంతర కృషితో వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. కేరళలోని ఆలువాకు చెందిన సాజి వలాశేరిల్ సేవా కార్యక్రమాన్ని మన్ కీ బాత్‌లో ఆయన ఈరోజు ప్రశంసించారు. నదిలోనే స్విమ్మింగ్ క్లబ్ నిర్వహిస్తూ ఇప్పటివరకు 15 వేల మందికి పైగా ఈత నేర్పారని తెలిపారు. పడవ ప్రమాదంలో విద్యార్థుల మృతితో కలత చెంది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సాజి, దివ్యాంగులతో సహా అనేక మందికి ఉచితంగా శిక్షణ అందిస్తున్నారని చెప్పారు.

---

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందించిన సందేశాలు ప్రజల్లో చైతన్యం నింపే విధంగా ఉన్నాయని అనంతపురం జిల్లా ప్రజలు తెలిపారు. నగరంలోని 2వ రోడ్డులో ఉన్న ఒక పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు స్థానిక ప్రజలు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఈరోజు వీక్షించారు. ప్రధానమంత్రి అందిస్తున్న సూచనలు, సలహాలను తమ జీవితాల్లో అమలు చేసేందుకు కృషి చేస్తామని అనంతపురానికి చెందిన శివ తేజేశ్వర్ పేర్కొంటూ..

వాయిస్.. 25 సెకన్లు

---

గత 12 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రజాహిత పరిపాలన అందిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా లబ్ధిపొందిన చిత్తూరు జిల్లాకు చెందిన నరేంద్ర మాట్లాడుతూ..

వాయిస్..25 సెకన్లు

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అందిన ఆర్థిక సహాయంతో సొంత ఇల్లు కట్టుకోగలిగామని చిత్తూరు జిల్లాకు చెందిన రంజిత్ కుమార్ తెలియజేస్తూ..

వాయిస్..25 సెకన్లు

---

విశాఖపట్నం జిల్లా గాజువాకలోని శ్రీనగర్ వద్ద ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం నుంచి రామభద్రాపురం వైపు వెళ్తోన్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఒక డ్రైవర్ మృతిచెందగా, ఏడుగురుకి గాయాలయ్యాయి. క్షతగాత్రులను విశాఖపట్నం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్టీసీ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

---------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్ – ఐపీఎల్ 2026 తుది దశకు చేరుకుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈరోజు రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ తుది పోటీలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. ఇప్పటి వరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అయిదు సార్లు ఫైనల్ కు చేరగా, గుజరాత్ టైటాన్స్ మూడు సార్లు ఫైనల్ కు చేరింది.

---------------------------

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన ఆరోగ్యంపై కలిగే దుష్ ప్రభావాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించే లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 నుంచి ప్రతీ ఏటా మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్ని నిర్వహిస్తోంది. పొగాకు వాడకాన్ని వీడాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విజయవాడలో రాష్ట్ర ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ ఈరోజు నిర్వహించారు. రాష్ట్ర ఈగల్ టీం ఐజీ రవికృష్ణ, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని ధూమపానం వద్దు జీవితమే ముద్దు స్మోకింగ్ నో చెప్పు మంచి ఆరోగ్యానికి ఎస్ చెప్పు అంటూ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

---------------------------

తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. గుంటూరులో కురమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన 104 మంది విద్యార్థులకు భక్త కనకదాస ప్రతిభ పురస్కారాలు ఆమె నిన్న అందజేశారు.

=====================